TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్ : హైదరాబాద్   సంపుటి :01   సంచిక : 132   శనివారం 04-01-2025   పేజీలు :05   వేల : 05/-


# ట్రిపుల్ ఆర్ నిర్మాణ కేంద్రం టెండర్లకు ఆహ్వానం



**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 03:** ట్రిపుల్ ఆర్ నిర్మాణానికి కేంద్రం టెండర్లను ఆహ్వానించింది. ఫిబ్రవరి 14 వరకు టెండర్లను స్వీకరించనున్నారు అధికారులు రీజనల్ రింగ్ రోడ్ (ట్రిపుల్ ఆర్) ప్రాజెక్టు గురించి సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం(జనవరి 3) సమీక్ష నిర్వహించనున్నారు. ముఖ్యంగా నార్త్ పార్ట్ పై కేంద్రం ఇటీవల టెండర్లు పిలిచింది. ఈ భాగంలో 95 శాతం భూసేకరణ పూర్తయినట్లు సమాచారం. త్వరగా టెండర్లు ఖరారు చేసి, పనులు ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది కేంద్ర ప్రభుత్వం. అయితే నిధుల సమీకరణపై సర్కార్ కసరత్తు మొదలు పెట్టింది.సౌత్ పార్ట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా నిర్మించాలని నిర్ణయం తీసుకోగా, డీపీఆర్ తయారీకి టెండర్లను ఆహ్వానించింది. అయితే, టెండర్ దాఖలు చేయడానికి ఏ ఒక్క కంపెనీ ముందుకు రాకపోవడంతో మళ్లీ టెండర్లు పిలవాల్సి వచ్చింది. సౌత్ పార్ట్ నిర్మాణానికి దాదాపు రూ.18,000 కోట్ల ఖర్చు అవుతుందని అంచనా వేశారు. ఈ నిధుల కోసం జైకా, వరల్డ్ బ్యాంక్ వంటి సంస్థల నుండి రుణాలను పొందే యోచనలో ఉంది సర్కార్. కానీ ప్రాజెక్టు వ్యయం అధికంగా ఉండే అవకాశం, ప్రస్తుత పరిస్థితుల్లో అంత పెద్ద మొత్తంలో రుణాలు తీసుకోవడంపై ప్రభుత్వం పునరాలోచనలో పడింది.ఇదే సమయంలో, సౌత్ పార్ట్ నిర్మాణ బాధ్యతను కేంద్రమే చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. భూసేకరణ, అటవీ అనుమతులు, అలైన్‌మెంట్‌లో సమీప ప్రాంతాల ప్రాముఖ్యత వంటి అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షలో చర్చించనున్నారు. ఈ సందర్భంగా, రాష్ట్రంలో నేషనల్ హైవే పనుల పురోగతి, భూసేకరణ సమస్యల గురించి సంబంధిత అధికారులతో సీఎం సమాచారం తీసుకోనున్నారు. సమీక్షకు ముందు గురువారం(జనవరి 2) ఆర్ అండ్ బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, సెక్రటరీ దాసరి హరిచందన, ఎన్‌హెచ్ఏఐ ప్రాంతీయ అధికారి శివశంకర్ తో సీఎస్ శాంతి కుమారి సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్రిపుల్ ఆర్‌పై సమగ్ర సమీక్ష నిర్వహించనున్నారు.

# సంక్రాంతికే రైతు భరోసా

**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 03 :** తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది.. రైతుభరోసా నగదును ఈ నెలలోనే ఇవ్వనున్నట్లు పేర్కొంది.. రైతు భరోసా అమలు పై కేబినెట్ సబ్ కమిటీ గురువారం భేటీ అయింది.. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది.. రైతుభరోసా నగదును ఈ నెలలోనే ఇవ్వనున్నట్లు పేర్కొంది.. రైతు భరోసా అమలు పై కేబినెట్ సబ్ కమిటీ గురువారం భేటీ అయింది.. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పంట పండించే ప్రతి రైతుకు రైతు భరోసా అందించాలనే ముఖ్య ఉద్దేశంతో క్యాబినెట్ సబ్ కమిటీ ప్రత్యేక సమావేశం నిర్వహించిదన్నారు. ఈ మేరకు సబ్ కమిటీ రైతు భరోసా అమలు కోసం ప్రత్యేకంగా దరఖాస్తులు స్వీకరించింది.. రైతుల నుంచి జనవరి 5 నుంచి 7 వరకు దరఖాస్తులు స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ తర్వాత ఫీల్డ్ సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ఆధారంగా సాగు భూముల వివరాలు ధ్రువీకరించి, జనవరి 14 నుంచి రైతు భరోసా అమలు చేయనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.




**సాగులో లేని భూములకు భరోసా లేదు: :** పంట పండించే ప్రతి రైతుకు రైతుభరోసా ఇవ్వాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. సాగులో లేని భూములకు రైతు భరోసా అందించకూడదని ప్రభుత్వం భావిస్తోంది. ధరణి పోర్టల్ ప్రకారం 1.53 కోట్ల ఎకరాల వ్యవసాయ భూమి ఉందని తేల్చగా, సాగులో లేని భూములను తొలగించిన తరువాత 1.30 కోట్ల ఎకరాలకు భరోసా అందించే అవకాశం ఉంది.

**సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా భూముల గుర్తింపు :** రైతు భరోసా ప్రయోజనం నేరుగా సాగు చేస్తున్న రైతులకు అందేలా వ్యవసాయ అధికారులు ఫీల్డ్ సర్వే నిర్వహించనున్నారు. శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా ఖచ్చితమైన సాగు భూములను గుర్తించేందుకు చర్యలు చేపట్టారు.



# కానిస్టేబుల్ పరీక్ష తేదీలు మారాయి

**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 03 :** ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో జరగనున్న కానిస్టేబుల్, రైఫిల్‌మ్యాన్ (జీడీ) పోస్టుల భర్తీకి సంబంధించి రాత పరీక్ష తేదీలు మారినట్లు కమిషన్ ప్రకటన జారీ చేసింది. పలు అనివార్య కారణాల రిత్య రాత పరీక్షల తేదీల్లో స్వల్ప మార్పులు చేసింది.కేంద్ర సాయుధ బలగాల్లో స్టాఫ్ సెలక్షన్ కమిషన్(%ూూజ%) ఆధ్వర్యంలో భర్తీ చేయనున్న కానిస్టేబుల్, రైఫిల్‌మ్యాన్ (జీడీ) పోస్టుల భర్తీకి సంబంధించి రాత పరీక్ష తేదీలు మారాయ్. ఈ మేరకు సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్సు (%జ౯ాఖీ%) అధికారిక ప్రకటన జారీ చేసింది. గతంలో ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం కానిస్టేబుల్ కంప్యూటర్ ఆధారిత రాత పరీక్షలు ఫిబ్రవరి 4, 5, 6, 7, 8, 9, 10, 11, 12, 13, 17, 18, 19, 20, 21, 24, 25 తేదీల్లో దేశవ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో జరుగున్నట్లు పేర్కొంది. అయితే ఈ తేదీలలో స్వల్ప మార్పు చేస్తూ తాజాగా సవరించిన షెడ్యూల్‌ను విడుదల చేసింది. తాజా ప్రకటన మేరకు కానిస్టేబుల్ ఆన్‌లైన్ రాత పరీక్షలు ఫిబ్రవరి 4, 5, 6, 7, 10, 11, 12, 13, 17, 18, 19, 20, 21, 25 తేదీల్లో దేశవ్యాప్తంగా ప్రధాన కేంద్రాల్లో జరుగుతుందని కమిషన్ పేర్కొంది. దాదాపు గతంలో ఇచ్చిన తేదీలలోనే పరీక్షలు జరుగుతాయి. అయితే మధ్యలో ఫిబ్రవరి 8, 9, 24వ తేదీన జరగవల్సిన పరీక్షలను మాత్రం తొలగించింది. అంటే ఈ మూడు రోజుల్లో పరీక్షలు జరగవన్నమాట. మొత్తం 14 రోజుల్లో కానిస్టేబుల్ పరీక్ష జరుగుతాయి.ఈ నోటిఫికేషన్ ద్వారా వివిధ కేంద్ర సాయుధ బలగాల్లో మొత్తం 39,481 కానిస్టేబుల్, రైఫిల్‌మ్యాన్ (గ్రౌండ్ డ్యూటీ) పోస్టులు భర్తీ చేయనున్న సంగతి తెలిసిందే. ఆన్‌లైన్ పరీక్ష ఇంగ్లిష్, హిందీ భాషల్లోనే కాకుండా తెలుగుతో సహా మొత్తం 13 ప్రాంతీయ భాషల్లో ఉంటుంది. రాతపరీక్ష అనంతరం ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్, ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

# మద్యానికి బానిసై ఉరేసుకొన్న కానిస్టేబుల్



**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 03 :** మద్యానికి బానిసైన ఓ పోలీస్ కానిస్టేబుల్ ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆస్మాన్‌ఘడ్ ఎస్టీ బస్తీలో చోటుచేసుకుంది. గత కొంత కాలంగా కానిస్టేబుల్ మానసిక సమస్యలతో బాధపడుతున్నట్లు తోటి సిబ్బంది తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 2014 బ్యాచ్‌కు చెందిన జాతావత్ కిరణ్ (36) హైదరాబాద్‌లోని ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్‌లో గత కొంత కాలంగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన ఆస్మాన్‌ఘడ్ ఎస్టీ బస్తీలో కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. కిరణ్‌కి భార్య, పదేళ్ల లోపు వయసున్న ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. వీరు నివాసం ఉంటున్న ఇంటిపై పోర్షన్‌లో అతడి సోదరుడు నివాసం ఉంటున్నారు కింది పోర్షన్‌లో కిరణ్ కుటుంబ సభ్యులు నివాసముంటున్నారు. కొంత కాలంగా మద్యానికి బానిసైన కిరణ్.. నిత్యం భార్యపిల్లలను వేధిస్తూ ఉండేవాడు. ఈ క్రమంలో కిరణ్ 4 రోజులు సెలవు తీసుకుని ఇంటికి వెళ్లాడు.అప్పట్నుంచి ఇంట్లో ఉన్న భార్య పిల్లలను ఇంటి నుంచి బయటికి పంపించి తలుపులు వేసుకొని తాగుతుండేవాడు. బుధవారం నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో ఇంటి వద్దనే ఉన్న కిరణ్ మరోమారు మద్యం సేవించి, భార్య పిల్లలతో గొడవ పడ్డాడు. అనంతరం వారిని బయటికి పంపించి తలుపులు వేసుకున్నాడు. దీంతో రోజు మాదిరిగానే అతడి భార్య, పిల్లలు ఇరుగు, పొరుగు ఇళ్లలో మధ్యాహ్నం 3 గంటల వరకు ఉండి.. భోజనం చేసేందుకని ఇంటికి వచ్చారు. తలుపులు ఎంత కొట్టినా లోపలి నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో కిటికిలో నుంచి చూడగా ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు.

# నాగదేవత ఆలయంలో చోరీ

- 48 గంటలలో కేసును చేధించిన భైంసా పోలీసులు
- నిందితుల వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ

**ముధోల్ (మన వెలుగు) జనవరి 02 :**భైంసా మండలం నాగదేవత ఆలయంలో జరిగిన చోరీ కేసును భైంసా పోలీసులు వేగంగా చేధించారు. చోరి చేసిన ఇద్దరు వ్యక్తులు, చుచుంద్ గ్రామానికి చెందిన విశాల్ మరియు సంఘ రతన్, నూతన సంవత్సరం వేడుకలను నిర్వహించేందుకు డబ్బులు లేకపోవడంతో ఈ చర్యకు పాల్పడ్డారు. ఈ దొంగలు ఆలయ తాళం పగులగొట్టి హుండీ కానుకలతో పాటు గుడి గంటలను కూడా చోరీ చేశారు. చోరి సమయంలో పసుపు, కుంకుమ తగిలిన దుస్తులు, సీసీ కెమెరా పుటేజీ ఆధారంగా పోలీసులు ఈ కేసును చేధించారు. గురువారం ఉదయం ఈ వివరాలను ఎస్పీ జానకీ షర్మిలా విలేఖరుల సమావేశంలో వెల్లడించారు. భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, టౌన్ సీఐ గోపినాథ్, మరియు పోలీసు సిబ్బంది ఈ దొంగతనానికి సంబంధించి కీలకమైన ఆధారాలను సేకరించి దొంగలను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు.




# నిరుపేదలకు దుప్పట్లు రగ్గులు పంపిణీ

**ముధోల్ (మన వెలుగు) జనవరి 02 :** లోకేశ్వరం మండలం కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కోస్లి వెంకట్ రావ్ కుమారుడు కోస్లి వికాస్ రావు పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సహాయంతో ఆర్మూర్ పట్టణంలో అక్కడక్కడ నివశిస్తున్న నిరుపేదలకు అభాగ్యులకు, ఏ ఆదరణ లేకుండా చెట్టు కింద తాత్కాలిక ఆవాసం ఏర్పరచుకొని నివసిస్తున్న యాచకుల మధ్య కేక్ కట్ చేసి దాదాపు 30 మందికి మా అమ్మానాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ యం ఆంజనేయులు రగ్గులు పంపిణీ చేయడం జరిగింది. నిరుపేదలకు తమ వంతు సామాజిక బాధ్యతగా సాయం చేయడానికి సిద్ధంగా ఉంటామని తెలిపారు.



# మన వెలుగు క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సీఐ

**ముధోల్ (మన వెలుగు) జనవరి 03 :** ముధోల్ మండల కేంద్ర పోలీస్ స్టేషన్ లో మన వెలుగు 2025 క్యాలెండర్ ని సీఐ మల్లేష్ మరియు ఎస్ఐ సంజీవ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడు తూ.. పత్రిక విలేకరులు ప్రజా సమస్యల పైన ప్రతీ క్షణం స్పందిస్తూ, అధికారులకు చేరవేయడంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారని అభినందించారు. అనంతరం ఎస్ఐ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ, ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకు వారధిగా మీడియా పనిచేయాలని ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు చేరవేయడంలో విలేకరులు నిబద్ధతతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముధోల్ నియోజకవర్గ విలేకరులు సీఐ మరియు ఎస్ఐని సన్మానించడం జరిగింది.




# మన వెలుగు క్యాలెండర్ ఆవిష్కరించిన మార్కెట్ చైర్మన్

**ముధోల్ ( మన వెలుగు) జనవరి 03 :**భైంసా పట్టణంలో "మన వెలుగు తెలుగు దినపత్రిక" నూతన సంవత్సర క్యాలెండర్ ని భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనంద్ రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో భాగంగా అయన మాట్లాడుతూ రైతన్నలకు తోడుగా ఉంటానని కరీఫ్,రబీ లో పండే పంటలకు ప్రభుత్వం నుంచి మద్దతు ధర తీసుకోచ్చే బాధ్యత నాదేనని హామీ ఇచ్చారు. యువకులు ఆధునిక వ్యవసాయ రంగానికి ప్రధాన్యత ఇవ్వాలని మీరు కోరుకొనే పరికరాలు సమకూర్చే బాధ్యత మా పైన ఉందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాశెట్టి రాజన్న మాజీ జడ్పీ వైస్ చైర్మన్, ఎండీ ఫరూక్ ఏఎంసీ వైస్ చైర్మన్, అబ్దుల్ ఘని మాజీ సర్పంచ్, హైమద్ ఖాన్ సీనియర్ కాంగ్రెస్ లీడర్ భైంసా వైస్ ప్రసిడెంట్, హైమధ్ మాయొద్దిన్ మాజీ మినిసిపల్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.



# తహసిల్దార్ కార్యాలయంలో మరుగుదొడ్డి నిర్మాణం

**ముధోల్ (మన వెలుగు) జనవరి 02 :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ,స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా ముధోల్ తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో మరుగుదొడ్డి నిర్మాణానికి ఏపీఓ శిరీష భూమిపూజ నిర్వహించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ,స్వచ్ఛభారత్ మిషన్ లో రెండు లక్షల పదివేలు, గ్రామ పంచాయతీ ద్వారా తొంభై వేలు నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీఓ శిరీషా మాట్లాడుతూ ముధోల్ తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజల సౌకర్యం కోసం మరుగుదొడ్ల ను నిర్మిస్తున్నామని అన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ లో గ్రామీణ పారిశుద్ధ్య పరిధిని విస్తరించడం, బహిరంగ మలవిసర్జనను నిర్మూలించడం దీని లక్ష్యమని అన్నారు. గ్రామీణ రంగంలో స్వచ్ఛ భారత్ మిషన్ యొక్క ప్రాథమిక ఉద్దేశ్యం గ్రామాల్లో స్థిరమైన పారిశుద్ధ్య పద్ధతులను ప్రోత్సహించడమని, స్థిరమైన పారిశుద్ధ్యం కోసం సాంకేతిక పరిజ్ఞాన వినియోగాన్ని ప్రోత్సహించడమని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ నారాయణ పటేల్, ముధోల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రావుల గంగారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు రావుల శ్రీనివాస్, ఎస్సై కె.సంజీవ్ కుమార్, నరేష్ ,యోగేష్, సిబ్బంది




# ట్రావెల్ రంగంలో దాదాపు 25 సంవత్సరాలుగా


# తెలుగు, కన్నడ రాష్ట్రాల ప్రజలకు అపార సేవలు

**కూకట్పల్లి (మన వెలుగు) జనవరి 02 :** ఆర్ వి టూర్సాండ్ట్రావెల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ట్రావెల్ ఎక్స్‌పో -2025 మెగా మేళాను నిర్వహిస్తుంది. 16 డిసెంబర్ 2024 నుండి 31 జనవరి 2025 వరకు హైదరాబాద్ ,బెంగుళూరు,విజయవాడ ,విశాఖపట్నం,తిరుపతి,కరీంనగర్ , ప్రొద్దుటూరులో దాదాపు 45 రోజులపాటు నిర్వహించనున్న ఈ మేళాలో కష్టమర్లకు అతి తక్కువ ధరలలో దాదాపు వందకు పైగా దేశీయ- విదేశీయ టూర్లపై బంపర్ ఆఫర్లను ప్రకటించింది .అంతే కాకుండా ఎక్స్పోలో ముందుగా టూర్ బుక్ చేసుకున్నవారికి లక్కీడిప్ ద్వారా పదిమంది విజేతలను కూడా ప్రకటించి ఉచిత టూర్లను అందించనున్నట్లు సంస్థ అధినేత ఆర్.వి రమణ తెలిపారు కష్టమర్ల కోసం సరికొత్త డిజైన్ చేసిన దేశీయ టూర్ ప్యాకేజీల పై 10 శాతం తగ్గింపు, అంతర్జాతీయ టూర్ ప్యాకేజీలపై 5శాతం భారీ డిస్కౌంట్స్ కల్పిస్తుంది .లక్కీ డిప్ విజేతలకు.. 1వ బహుమతి: యూరప్ టూర్ ,2 బహుమతి,దుబాయ్ టూర్,3 బహుమతి : శ్రీలంక టూర్,4 బహుమతి : బ్యాంకాక్ టూర్ ,5 బహుమతి : శ్రీనగర్ టూర్ , 6 బహుమతి, చార్ధామ్ టూర్ ,7 బహుమతి : తమిళనాడు టూర్, 8 వ బహుమతి : కర్ణాటక టూర్ ,9వ బహుమతి : ఒరిస్సా టూర్ ,10 వ బహుమతి : కాశీ - అయోధ్య .. టూర్లను బహుమతిగా అందించను న్నారు. 2025 లో వచ్చే మహాకుంభమేళా,సరస్వతీ పుష్కరాలను యాత్రికులు సౌకర్యవంతంగా చేసుకునేలా అద్భుత ఏర్పాట్లతో అందరికి అందుబాటులో ఉండే ధరలలో టూర్ ప్యాకేజీలను సిద్ధం చేశామని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని తెలిపారు .దేశంలో ఎవ్వరు ఇవ్వలేని విధంగా సామాన్యుడికి సైతం అందుబా టులో ఉండేలా ప్రతి ఒక్కరు కాశీ -అయోధ్య యాత్ర దర్శన భాగ్యాన్ని పొందాలనే సదుద్దేశంతో ఈ ఎక్స్పో లో స్పెషల్ డిస్కౌంట్ ఆఫర్లను కలిపిస్తున్నామని తెలిపారు. కాశీ- అయోధ్య 3 నైట్స్ 4 డేస్ యాత్ర కేవలం 19 ,999 రూపాయలకే విమానంలో వెళ్లి వచ్చేలా,అలాగే దేశీయ టూర్ బడ్జెట్లో విదేశి టూర్ ను అందించాలన్న సంకల్పంతో బ్యాంకాక్ - పట్టాయ 4 నైట్స్ 5 డేస్ టూర్ కేవలం 33,999 రూ.కు మాత్రమే అందిస్తున్నారు. ఈ ఎక్స్పో కు ప్రతి ఒక్కరు విచ్చేసి ఈ అద్భుత అవకాశాన్ని తప్పక సద్వినియోగం చేసుకోగలరని సంస్థ అధినేత ఆర్.వి రమణ కోరారు.




# అనారోగ్య సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జనవరి 03 :** వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గ్రామానికి చెందిన బలష్టి గంగాధర్ అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు ఎస్సై ఉమా సాగర్ తెలిపారు. మృతుడు కొంతకాలంగా దుష్టలోపంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో తన సొంత పనులు సైతం చేసుకోలేక ఇబ్బంది పడుతున్నట్లు బంధువులు తెలిపారు. దీంతో తీవ్రమైన మానసిక వేదనకు గురై జీవితంపై విరక్తి చెంది ఈ నెల ఒకటో తారీఖున పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బంధువులు గమనించి వెంటనే అతన్ని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. మృతుడి తండ్రి భీమయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.




# ముధోల్లో టియుడబ్ల్యూజే సభ్యత్వం నమోదు

**ముధోల్ (మన వెలుగు) జనవరి 02 :** మండల కేంద్రమైన ముధోల్లోని ఎంపీడీవో కార్యాలయంలో టియుడబ్ల్యూజే- ఐజేయు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండూరి రవీందర్, వెంకగారి భూమయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల ఐక్యత కోసం, హక్కుల కోసం పోరాడే యూనియన్ టియుడబ్ల్యూజే-ఐజేయు అన్నారు. అనంతరం సభ్యత్వం మండల పాత్రికేయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ యోగేష్, సభ్యులు షఫీ ఉల్లా ఖాన్, దుర్గాప్రసాద్, శ్రీనివాస్ గౌడ్, చంద్రమణి, రాహుల్, గంగారెడ్డి, సునీల్, అబ్బు బాయ్, ఉమేష్, నాగేష్, రమేష్, విజయ్ ,బాబు, తదితరులు ఉన్నారు.

# దొంగతనాలకు పాల్పడుతున వ్యక్తి అరెస్ట్

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) జనవరి 03 :** నిర్మల్ మండల భాగ్యనగర్ గ్రామానికి చెందిన రాజేష్ రెడ్డి అనే వ్యక్తి గతంలో నిర్మల్ పట్టణంలోని హనుమాన్ ఆలయంలో దొంగతనానికి పాల్పడి జైలుకు వెళ్లి వచ్చాడు ఈనెల 1వ తేదీన బస్టాండ్ ప్రాంతంలో వాహన టైర్లు, గాంధీ కూరగాయల మార్కెట్ వద్ద ఓ ఎలక్ట్రానికల్ దుకాణంలో ఫ్యాన్ ,కూరగాయల దొంగలించాడు , స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు శుక్రవారం చోరీకి పాల్పడిన దొంగను రిమాండ్ కు తరలించినట్లు సిఐ పేర్కొన్నారు




# 97 వాహనాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) జనవరి 03 :** కుంటల మండలంలోని అంబకంటి గ్రామంలో పోలీసులు కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. సరైన పత్రాలు లేని 95 బైకులు 2 ఆటోలను సీజ్ చేయడం జరిగింది. బైంసా గ్రామీణ సిఐ నైలు మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనాలు పేపర్ ఆర్ సి మరియు ఇన్సూరెన్స్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పక కలిగి ఉండాలని తెలియజేశారు, ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ను వాడాలని తెలియజేశారు సైబర్ క్రైమ్ అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఆదేశించారు

# శ్రీ అక్షరలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**ముధోల్ (మన వెలుగు) జనవరి 03 :** మండల కేంద్రమైన ముధోల్ లోని శ్రీ అక్షర పాఠశాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జారీ కొట్టి సుభాష్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులతో మాట్లాడుతూ మహిళల విద్యకు ప్రాధాన్యమిస్తూ, అణిచివేతకు గురైన వర్గాలకు న్యాయం చేయడంలో సావిత్రిబాయి ఆమె తన జీవితాన్ని అర్పించారని అన్నారు. లింగ వివక్ష, కుల అసమాన తలపై సుదీర్ఘ పోరాటం చేసి అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచిన ఆమె ఆశయాలు సాధించేందుకు మనము ఆమె చూపించిన బాటలో నడవాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ఈరోజు జనవరి 3న మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా పేర్కొనడం గొప్ప విషయమని అందుకుగాను బాలిక విద్య కోసం విశేష కృషి చేసిన సావిత్రిబాయి పూలే ఎప్పటికీ అందరి మనసులో నిలిచిన పోరాట వీరమని అని అన్నారు. అనంతరం పాఠశాలల్లోని మహిళ ఉపాధ్యాయులకు ప్రాధాన్యమిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించి పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# పదవి విరమణ పొందుతున్న హెూంగార్డ్ కు ఆత్మీయ వీడ్కోలు

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జనవరి 02 :** పోలీస్ శాఖలో హెూంగార్డ్ గా గత 36 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న డి. అంతయ్య ను గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారు అని శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని అన్నారు. కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్ రావు , ఆర్.ఐ లు రామక్రిష్ణ, కిరణ్ కుమార్, వేణు పాల్గొన్నారు.



# వికలాంగులకు, వృద్ధులకు దుప్పట్లను పంపిణీ

**నిర్మల్ జిల్లా ప్రతినిధి మన వెలుగు జనవరి 02 :** సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు గురువారం నిర్మల్ మండల కొండాపూర్ గ్రామంలో శాంతినికేతన్ మానసిక వికలాంగుల కేంద్రంలో నూతన సంవత్సర సందర్భంగా మీ కాలంకులకు రుద్వాలకు దుప్పట్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగంలో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ మీరందర్నీ కలవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు డైరెక్టర్ జనార్ధన్ కృష్ణం రాజు చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు



# మెరుగైన వైద్య సేవలు అందించి పేదలకు సేవ చేయండి

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) జనవరి 03 :** ఆసుపత్రి లో వైద్యులు, సిబ్బంది పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించి ఏరియా ఆసుపత్రికి మంచి పేరు తేవాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సూచించారు. శుక్రవారం ఆయన భైంసా ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన సందర్భంగా మాట్లాడారు. 32 మంది డాక్టర్లు ఉన్న ఆసుపత్రి లో రోగులకు వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తనకు సంప్రదించాలన్నారు..ఆసుపత్రి లో రోగులకు అందుతున్న వైద్య సేవల పై విభాగల వారీగా డాక్టర్ లను అడిగి తెలుసుకున్నారు. ఏరియా ఆసుపత్రి కి వచ్చిన రోగులను ప్రైవేట్ కు పంపుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని, మరో మారు పిర్యాదులు వస్తే సహించేది లేదన్నారు. అంతకు ముందు అయన ఆసుపత్రి లోని పలు విభా గాలను పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణలో పార్కింగ్ సమస్యను త్వరలో పరిష్కరిస్తామన్నారు. అయన వెంట ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కాశీనాథ్ తదితరులు ఉన్నారు.



# కుల వృత్తుల వారికి ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలి

**ముధోల్ (మన వెలుగు) జనవరి 03 :** కుల వృత్తుల వారికి ప్రతి ఒక్కరు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. శుక్రవారం భైంసా లో కుమ్మరి జాగృతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో క్యాలెండర్ ను ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడారు. ప్లాస్టిక్ వ్యర్థాలను అరికట్టడానికి కుమ్మరి కుల వృత్తుల వారు తయారుచేసిన వస్తువులను వాడాలన్నారు. గత మూడు నెలల క్రితం కేంద్ర ప్రభుత్వం ద్వారా కుండలు తయారు చేసే ఎలక్ట్రానిక్ మిషన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ హయాంలో కుల వృత్తుల సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మహిళా మోర్చా అధ్యక్షురాలు సిరం సుష్మా రెడ్డి గారు, కుమ్మరి జాగృతి వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షులు భూసారపు గంగాధర్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి సెనగారపు అనిల్,ముధోల్ నియోజకవర్గ అధ్యక్షులు ఆమెడ లింగన్న,నిర్మల్ నియోజకవర్గ అధ్యక్షులు కొత్తపల్లి రఘు ,కార్యదర్శి రాజారపు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోడిశెట్టి సతీష్,మర్కంటి సాయన్న,రాజలింగం,పోతన్న,గంగాధర్,సాయినాథ్,రాజు,శ్రీనివాస్,దిగంబర్, పెద్ద లింగన్న తదితరులు ఉన్నారు.

# నిషేధిత చైనా మాంజాను అమ్మిన,వినియోగించిన కఠిన చర్యలు

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జనవరి 03 :** జిల్లా పరిధిలో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ హెచ్చరించారు. జిల్లా పరిధిలో చైనా మాంజా విక్రయాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చైనా మంజాతో మనుషులతో పాటు పక్షులకు ప్రమాదం పొంచి ఉందన్నారు. చైనా మాంజా తో తలెత్తే అనర్థాల పై అందరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నైలాన్, సింథటిక్ దారాలు పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హాని చేస్తాయని అన్నారు. జాతీయ హరిత ట్రైబ్యునల్ ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలో చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందని అన్నారు. ఈ యొక్క చైనా మాంజా ను అమ్మినా, రవాణా చేసినా సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ లకు గాని డయల్ 100 గాని ఫోన్ చేసి తెలపాలి అని సూచించారు.

# సాంస్కృతిక ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) జనవరి 03 :** ఈనెల 5 6 7 తేదీలలో నిర్మల్ జిల్లా కేంద్రంలో ఎన్. టి. ఆర్. మినీ స్టేడియంలో చేపట్టే సాంస్కృతిక ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ సూచించారు. నిర్మల్ ఉత్సవం పేరిట జరుగుతున్న ఈ కార్యక్రమంలో అన్ని శాఖల వారి గా స్టాళ్ళు ఏర్పాటు చేసి మన జిల్లాకు ప్రత్యేక గుర్తింపు వచ్చేటట్లు చూడాలన్నారు. జిల్లా కలెక్టర్ తో కలిసి ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. వివిధ కళారంగాల వారు, హస్త కళలు, నిర్మల్ బొమ్మలు, మహిళలు వివిధ వస్తువుల తయారీ, ఇతరాత్ర నిర్మల్ ఉత్సవం పేరిట ప్రదర్శించబడతాయన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించడం అభినందనీయమని ఈ కార్యక్రమంతో నిర్మల్ కు పేరు ప్రతిష్టలు రావాలన్నారు.



# హమాలీల జీవోను విడుదల చేయాలి

**ముధోల్ (మన వెలుగు) జనవరి 03 :** సివిల్ సప్లై హమాలీ కూలి రేట్ల ఒప్పంద జీవో జారీ చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి విలాస్ అన్నారు. మండల కేంద్రమైన ముధోల్ లోని మండలం ఎంఎల్ఎస్ గోదాం వద్ద సివిల్ సప్లై హమాలీ కార్మికులు చేపట్టిన సమ్మె శిబిరాన్ని శుక్రవారం సందర్శించారు. గతంలో సివిల్ సప్లై హమాలీలతో రాష్ట్ర కమిషనర్ ఒప్పుకున్న రేట్ల ఒప్పంద జీవోను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ లు కో%శీ%డిభ, గౌతమ్, శివాజీ, బదర్, దిగంబర్, హైమద్, మసూద్, బాబు, తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా చదువుల తల్లి సావిత్ర బాయి పులే జయంతి

**ముధోల్ (మన వెలుగు) జనవరి 03 :** భైంసా పట్టణం లోని, ఐలమ్మగద్దె వద్ద చదువులతల్లి మాత సావిత్రిమా యి పులే 194. వ. జయంతి నీ బీసీ ప్రజా సంఘాల ఆధ్వర్యం లో సుంకెటపో శెట్టి నాయకత్వాన, మాతా సావిత్రి పులే జయంతి నీ పురస్కరించి కొని మాత చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్, సుంకెటపో శెట్టి మాట్లాడుతూ, దేశ చరిత్రలో నె మాతా సావిత్రి పులే మహిళల కోసం చేసినసేవలను నేటి మహిళలు ఆదర్శంగా తీసుకొవాలని, వీరి త్యాగాల ఫలితమే నేటి మహిళలు రాష్ట్ర పతి, ప్రధాన మంత్రులు, ముఖ్య మంత్రులు ఐనారని వీరి సేవలను గుర్తించి నేటి తెలంగాణ, ప్రభుత్వం అమ్మ జయంతిని పురాస్కరించి, మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించినందుకు,ధన్యవాదాలు, తెలిపారు. ఇకార్య క్రమంలో, దళిత సేన జిల్లా అద్యక్షులు, యశ్వంత్ బన్ సోడే, ఎస్. సి. ఎస్. టి. హక్కుల పరిరక్షణ సమితి భైంసా డివిజన్ అద్యక్షులు సట్వా జి సాంగే, అన్నా బాహు సాటే సేవా సమితి, తెలంగాణారాష్ట్ర ఉపాధ్యక్షులు, గన్ పత్ చంద్ర బాను తది తరులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యేను కలిసిన బాసర గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) జనవరి 03 :** కేంద్రీయ విశ్వవిద్యాలయం విషయంలో బాసర గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ ను శుక్రవారం భైంసాలోనే తన నివాసంలో కలిశారు. విశ్వవిద్యాలయం, మంజూరు కావడంతో, భవన నిర్మాణం లేకపోవడంతో ప్రస్తుతం వీడిసి ఆధ్వర్యంలో ప్రైవేట్ భవనాన్ని కేటాయించేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా అధికారులు కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించడం, ఇతరత్రా అంశాలను గ్రామస్తులు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యాలయం ఏర్పాటు చేయడంతో పాటు, బాసర ఆలయ అభివృద్ధికి పాటుపడతాన న్నారు. ప్రభుత్వం దిగి రాకపోతే అవసరమైతే పోరాట బాట పడతానన్నారు. అనంతరం వి. డి. సి.సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు.



# శ్రీ అక్షర పాఠశాలలో శీతాకాలం వేడుకలు



**ముధోల్ (మనవెలుగు) జనవరి 02 :** మండల కేంద్రమైన ముధోల్లోని శ్రీ అక్షర పాఠశాలలో గురువారం శీతాకాలం వేడుకలను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ఆవరణలో ఇగ్లూలను ఏర్పరిచి విద్యార్థులు స్వెటర్లు ధరించి శీతాకాలం యొక్క అనుభూతులను పంచుకున్నారు. విద్యార్థులు రంగురంగుల స్వెటర్లను ధరించి పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఇగ్లుల ముందు చెలికాపులను కాచుకుంటూ, మంచు కురుస్తున్నట్లు ఏర్పాటు చేసి నృత్యాలను చేశారు. ఈ సందర్భంగా పాఠశాల అకాడమిక్ ఇన్చార్జ్ స్వప్నగంధ శర్మ విద్యార్థులతో మాట్లాడుతూ శీతాకాలం యొక్క ప్రత్యేకతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సుభాష్, ఉపాధ్యాయులు సంతోష్, మహేందర్, ప్రశాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పంచాయతీ కార్మికులకు ఇక అకౌంట్లలో జీతాలు

**ముధోల్ (మన వెలుగు) జనవరి 02 :** ఇప్పటికే బ్యాంకు ఖాతాల వివరాలు సేకరించిన పంచాయతీ రాజ్ శాఖ గతంలో గ్రామ పంచాయతీల నుంచి చెల్లింపులు.. పలు ఇబ్బందులు జనవరి నెల నుంచే అకౌంట్లో వేతనాలు..తీరనున్న 48 వేల మంది కష్టాలు రాష్ట్రంలోని పంచాయతీ పారిశుధ్య కార్మికులకు ఇక నుంచి నెలనెలా జీతాలు వారి అకౌంట్లోనే పడనున్నాయి. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ రాష్ట్రవ్యాప్తంగా పారిశుధ్య కార్మికుల బ్యాంకు ఖాతా వివరాలు సేకరించింది. ఈ నెల నుంచే వారి జీతాలను అకౌంట్లలో జమచేయాలని నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది. గతంలో వీరికి గ్రామ పంచాయతీల నుంచి జీతాలు ఇచ్చేవారు. దీనివల్ల సమస్యలు తలెత్తేవి. పంచాయతీ కార్యదర్శులు సమయానికి జీతాలు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడేవారు. వారి




కుటుంబాలను పోషించడం కష్టంగా మారేది. ఇప్పుడు నేరుగా అకౌంట్లోనే డబ్బులు జమకానుండడంతో పారిశుధ్య కార్మికులు ఏండ్లుగా ఎదుర్కొన్న సమస్య పరిష్కారం కానున్నది.రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికుల వివరాలను పంచాయతీరాజ్ శాఖ సేకరించినట్టు తెలిసింది. వాటిని ఈ- పంచాయత్ వెబ్సైట్లో నమోదు చేసినట్టు సమాచారం. రాష్ట్రంలో 32 జిల్లా పరిషత్లు, 620 మండల పరిషత్లు, 12,769 గ్రామ పంచాయతీల్లో 48 వేల పైచిలుకు మంది పారిశుధ్య కార్మికులు పనిచేస్తున్నారు. దీర్ఘకాలికంగా సేవలందిస్తున్నప్పటికీ వారి వివరాలు ప్రభుత్వం వద్ద లేవు. దీంతో సేవలకు సంబంధించి సీఎం, మంత్రుల సమీక్షల సందర్భంగా స్పష్టమైన సమాచారాన్ని ఉన్నతాధికారులు ఇవ్వలేక పోతున్నారు. జీతాలు సరిగా ఇవ్వడం లేదని, పనిభారం ఎక్కువగా ఉందని కొందరు కార్మికులు వెళ్లిపోతుండగా.. వారి స్థానంలో కొత్తవారిని తీసుకోవడం లేదు. సరైన సంఖ్య తేలక ఏటా జీతాల చెల్లింపులకు బడ్జెట్ కేటాయింపులు సరిగా జరగడం లేదు. ఒక్కోసారి 3 నెలలపాటు జీతాలు అందట్లేదు. ఈ సమస్యల నేపథ్యంలో వారందరి వివరాలు పక్కాగా నమోదు చేయాలని పంచాయతీరాజ్శాఖ నిర్ణయించింది.


# శ్రీ శైలంలో ఆకస్మిక తనిఖీలు

**శ్రీశైలం (మన వెలుగు) జనవరి 03 :** ఇవి అరుదైన సముద్ర జాతి మొక్కలు. ప్రస్తుతం ఇవి అంతరించిపోయే దశలో ఉన్నాయి. వీటిని అమ్మకాలు, కొనుగోళ్లు జరపడం నేరం.ఇవి సముద్ర గర్భంలో లభించే అరుదైన కోరల్స్ జాతికి చెందిన మొక్కలు. ఈ మొక్కలను ఇంద్రజాల, మహేంద్రజాల మొక్కలుగా పిలుస్తారు. ఇవి చనిపోయిన తర్వాత బయటకు తీసుకొచ్చినవి. అవి బతికి ఉన్నప్పుడు ఎంతో చక్కగా.. అందంగా ఉంటాయి. చనిపోయిన తర్వాత ఇలా అయిపోతాయి.సముద్ర గర్భంలో ఉండే ఈ ఇంద్రజాల, మహేంద్రజాల



మొక్కలకు ఆకర్షణ శక్తి ఉంటుంది. సముద్రంలో తిరిగే కీటకాలను ఈ మొక్కలు ఆకర్షిస్తాయి. కొన్ని సంవత్సరాల తర్వాత పగడాలుగా తయారవుతాయట. అందుకే వీటికి మార్కెట్లో మాములు డిమాండ్ ఉండదు. వీటిని బయట అమ్మితే క్రైమ్ కూడా. ఇప్పుడీ ఇంద్రజాల, మహేంద్రజాల మొక్కలే శ్రీశైలంలో డిఆర్ఐ అధికారుల ఆకస్మిక తనిఖీల్లో బయటపడటం చర్చనీయాంశమైంది. తాజాగా ఇంద్రజాల, మహేంద్రజాల మొక్కలను అమ్ముతున్న ఇద్దర్ని %ణ=×% అధికారులు అరెస్ట్ చేశారు.ఈ ఇంద్రజాల, మహేంద్రజాల మొక్కలను నరదిష్టి తగలకుండా తాయిత్తుల తయారీకి వాడతారట. ఆర్థిక బాధల నుంచి విముక్తి కలిగించేందుకు ఫ్రేమ్స్ చేసి పెట్టుకుంటారు. దంపతుల మధ్య గొడవలు రాకుండా ఇంట్లోనూ పెట్టుకుంటారట. ఇవి ఇంట్లో ఉంటే ఎలాంటి గ్రహదోషాలున్నా తొలగిపోతాయని నమ్ముతారు. తాయత్తుగా చేసుకుని ధరిస్తే డిఆర్ఐ వ్యాపారాభివృద్ధి జరుగుతుందని, సంఘంలో గౌరవమర్యాదలు వస్తాయని, శత్రువులపై విజయాలు సాధిస్తారని, ఉద్యోగంలో రాణిస్తారని నమ్ముతుంటారు. కొన్ని ప్రాంతాల్లో పశుపోషణ, వ్యవసాయం, భారీ యంత్రాలతో పనులు చేసేవాళ్లు వీటిని ఖచ్చితంగా ధరించాల్సిందేనని కూడా నమ్ముతుంతారట. సో అందుకే ఈ ఇంద్రజాల, మహేంద్రజాల మొక్కలకు మార్కెట్లో ఫుల్లు డిమాండ్ ఉన్నట్లు తెలుస్తోంది.

# సావిత్రిభాయ్ పూలే జయంతిని జరుపుకుందాం




**ముధోల్ (మన వెలుగు) జనవరి 02 :** వైతాళికులను ప్రసవించాల్సిన చారిత్రక కర్తవ్యాన్ని చరిత్ర మాత చేపట్టి పురిటి నొప్పులు భరించి కనిపెంచిన విప్లవ వైతాళికురాలు సావిత్రిపూలే. బహుజన సమాజంతో పాటు, అన్ని వర్గాల స్త్రీలు ఓనమాలు కూడా దిద్దలేని అజ్ఞానం, మూఢ నమ్మకాలు రాజ్యమేలుతున్న అంధకార యుగంలో సావిత్రి ఫూలే 1831వ సంవత్సరం జనవరి 3వ తేదీన మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని నయగావ్ గ్రామంలో జన్మించారు. బాల్యం నుండే సహజాతంగా అబ్బిన పట్టుదల, జిజ్ఞాస వంటి గుణాలు భర్త జ్యోతిరావ్ సాహచర్యంలో మరింతగా వికాసం చెందాయి. మరాఠ ప్రాంతంలో పీష్వాల పాలన అంతమై, ఆంగ్లేయుల ఆధీనంలోకి వచ్చినా కూడా గ్రామాలలో ఆధిపత్య వర్గాల స్వభావం, పాలనా స్వరూపం మారలేదు. 1813 చార్టర్ చట్టము, 1835 మెకాలే విద్యా విధానంతో బ్రిటిష్ ప్రభుత్వం ఐరోపా విజ్ఞానం, శాస్త్రీయ విద్యల వ్యాప్తికి కృషి చేయడం ప్రారంభించింది. ఫలితంగా కింది జాతుల ప్రజల విద్యావకాశాలకు ప్రోత్సహం లభించింది. ఈ అవకాశం అంది పుచ్చుకున్న జ్యోతిరావు తన విద్యాభ్యాసాన్ని ప్రభుత్వ, స్కాటిష్ బడుల్లో పూర్తి చేశాడు. ఉదాత్త ప్రజాస్వామిక భావాలతో ప్రేరేపితుడైన జ్యోతిరావు సావిత్రి భాయికి సహచరుడిగా లభించడం ఒక మహత్తర ఘట్టం. ఈ జంట భారతదేశ సాంఘిక విద్యా విప్లవానికి తమ శక్తినంతా ధారపోసారు.పూలె దంపతులు పునేలోని బుధవారపేటలో బాలికా పాఠశాలను 1848 జనవరి 1న ప్రారంభించారు. బాలికల పాఠశాల కావడంతో పని చేసేందుకు మగవారెవరూ ముందుకు రాలేని స్థితిలో తనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా పాఠశాలను ధైర్యంగా నిర్వహించింది సావిత్రీ భాయి. “విద్య లేక వివేకము తగ్గింది, వివేకం లేక నీతి తగ్గింది. నీతి లేక పురోగతి తగ్గింది, పురోగతి లేక సంపద తగ్గింది, సంపద లేక శూద్రులు స్త్రీలు వెనుకబడిపోయారు. ఇంత అనర్థము అవిద్య వల్ల జరిగింది” అని ప్రజలను చైతన్యపరుస్తూ, మనువుపెట్టిన ఆంక్షలన్నీ నిజం కాదు, వాటిని ఇప్పుడు పాటించవలసిన అవసరం లేదు, రండి చదువుకోండి అని ప్రచారం చేస్తూ బాలికలను బడికి తీసుకొని వచ్చేవారు. 1846 నుండి 1876 వరకు పూలే జంట యాభైకి పైగా పాఠశాలలను శూద్రులు, అతి శూద్రులు, బాలికల కోసం స్థాపించారు. వీరి కృషి ప్రభుత్వాన్ని, ఇతర సంస్కర్తలను కదిలించి అనేక పాఠశాలల స్థాపనకు దారి తీసింది. సావిత్రిభాయి స్వయంగా స్త్రీలలో చైత న్యాన్ని పెంపొందించేందుకు, మహిళా సేవామండలిని ప్రారంభించింది. వితంతువులు, అత్యాచార భాధితులు, వారి పిల్లలకు ఆశ్రయం కోసం ‘బాల హత్య ప్రతిబంధక్’ గృహాన్ని ఏర్పాటు చేసింది. వీటితో పాటు జ్యోతిరావ్ నిర్వహించిన రైతాంగ, కార్మిక హక్కుల పోరాటాలలో, ‘సత్య శోధక్ సమాజ్’ నిర్వహణలో క్రియాశీల పాత్రను పోషించింది. 1890లో పూలే మరణం తర్వాత దుఃఖాన్ని దిగమింగుకొని అతని సామాజిక చైతన్య ఆశయ సాధన కార్యక్రమాలను కొనసాగించారు. 1896లో మహారాష్ట్రలో కరువు వచ్చినప్పుడు ప్రభుత్వం ద్వారా సహాయ కార్యక్రమాలు జరిగేందుకు కృషి చేసారు. విరామమెరగని సేవల వలన ఆరోగ్యం క్షీణించి 1897వ సంవత్సరము మార్చి 10వ తేదిన సావిత్రిభాయి మహాపరినిర్వాణం చెందింది. సావిత్రి ఫూలే జీవితం ఉపాధ్యాయులకు సామాజిక కార్యకర్తలకు ఒక నిరంతర చోదకశక్తి.

# ఘరానా దొంగ అరెస్ట్




**నారాయణ పెట్ (మన వెలుగు) జనవరి 03 :** వరుస చోరీలతో కంటి మీద కునుకు లేకుండా చేసిన ఘరానా దొంగ నాటకీయంగా పోలీసులకు చిక్కాడు. పోలీసుల నుంచి తప్పించుకుని ఆరేళ్లుగా అడ్రస్ లేకుండా తిరుగుతున్న చాపలి భాస్కర్ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎక్కడెక్కడో తిరిగి మళ్ళీ అదే ప్రాంతంలో చోరీకి ప్రయత్నం చేసస్తూ ఖాకీల చేతికి దొరికిపోయాడు. అతని నుంచి బంగారు నగలను స్వాధీనం చేసుకున్న పోలీసులు రిమాండ్కు తరలించారు.క్కడ తప్పించుకున్నాడో.. మళ్ళీ అక్కడే దొరికాడు. గతంలో వరుస చోరీలు చేసి పోలీసులకు పట్టుబడి జైలుకెళ్ళాడు. అక్కడ నుంచి తప్పించుకుని ఆరేళ్లుగా అడ్రస్ లేకుండా తిరుగుతున్నాడు. ఎక్కడెక్కడో తిరిగి మళ్ళీ అదే ప్రాంతంలో చోరీకి ప్రయత్నం చేసి ఖాకీల చేతికి చిక్కాడు. నారాయణపేట జిల్లాలోనే ఆసక్తి రేపుతోంది ఓ ఘరానా దొంగ ఉదంతం.బంగారు నగలు, పట్టగొలుసులు, ఉంగరాలు నగల దుకాణాల్లో ఉండాల్సి వస్తువులన్నీ పోలీస్ స్టేషన్లో ప్రదర్శించారు. ఇది ఒక దొంగ తో దోచుకున్న ప్రజల సొత్తు. అదే పనిగా దొంగతనాలకు అలవాటుపడి చిక్కడు-దొరకడు అన్నట్టు నారాయణపేట జిల్లాలో పోలీసులకు సవాల్ విసిరి చివరకు కటకటాల పాలయ్యాడు ఓ ఘరానా దొంగ. వరుస చోరీలతో కంటిమీద కునుకు లేకుండా చేసిన చాపలి భాస్కర్ ను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. నారాయణ పెట్ (మన వెలుగు) జనవరి 03 : వరుస చోరీలతో కంటి మీద కునుకు లేకుండా చేసిన ఘరానా దొంగ నాటకీయంగా పోలీసులకు చిక్కాడు. పోలీసుల నుంచి తప్పించుకుని ఆరేళ్లుగా అడ్రస్ లేకుండా తిరుగుతున్న చాపలి భాస్కర్ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎక్కడెక్కడో తిరిగి మళ్ళీ అదే ప్రాంతంలో చోరీకి ప్రయత్నం చేసస్తూ ఖాకీల చేతికి దొరికిపోయాడు. అతని నుంచి బంగారు నగలను స్వాధీనం చేసుకున్న పోలీసులు రిమాండ్కు తరలించారు.క్కడ తప్పించుకున్నాడో.. మళ్ళీ అక్కడే దొరికాడు. గతంలో వరుస చోరీలు చేసి పోలీసులకు పట్టుబడి జైలుకెళ్ళాడు. అక్కడ నుంచి తప్పించుకుని ఆరేళ్లుగా అడ్రస్ లేకుండా తిరుగుతున్నాడు. ఎక్కడెక్కడో తిరిగి మళ్ళీ అదే ప్రాంతంలో చోరీకి ప్రయత్నం చేసి ఖాకీల చేతికి చిక్కాడు. నారాయణపేట జిల్లాలోనే ఆసక్తి రేపుతోంది ఓ ఘరానా దొంగ ఉదంతం.బంగారు నగలు, పట్టగొలుసులు, ఉంగరాలు నగల దుకాణాల్లో ఉండాల్సి వస్తువులన్నీ పోలీస్ స్టేషన్లో ప్రదర్శించారు. ఇది ఒక దొంగ తో దోచుకున్న ప్రజల సొత్తు. అదే పనిగా దొంగతనాలకు అలవాటుపడి చిక్కడు-దొరకడు అన్నట్టు నారాయణపేట జిల్లాలో పోలీసులకు సవాల్ విసిరి చివరకు కటకటాల పాలయ్యాడు ఓ ఘరానా దొంగ. వరుస చోరీలతో కంటిమీద కునుకు లేకుండా చేసిన చాపలి భాస్కర్ ను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.